# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 04 జూలై 2024


## కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసిన కోడూరు టిడిపి నాయకులు

**రైల్వేకోడూరు, జులై 3, ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు పట్టణంలోని మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి మురళీధర్ గౌడ్ బుధవారం కేంద్ర విమానయాన శాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు చెందిన ఆర్యవైశ్య నాయకులు సిహెచ్ హరినాథ్ తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



### అత్యధిక ప్యాకేజీకి ఎంపికైన

## శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి

**రాయచోటి, జులై 3, ప్రభాతవార్త:**
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక వేతనానికి ఎంపికయ్యాడని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విజయ్‌కుమార్ ఆన్‌లైన్ విధానంలో బ్యాంకింగ్ వ్యవస్థకు చెందిన ఇంటర్న్‌షిప్ అవకాశాన్ని కళాశాల మౌలిక వసతులు మరియు అధ్యాపకుల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దిగ్విజయంగా పూర్తి చేశాడు. ఈ విద్యార్థి ప్రతిభను గుర్తించిన జపాన్ దేశానికి చెందిన దిగ్గజ సంస్థ అయిన సాఫ్ట్ బ్యాంక్ సంస్థలో సంవత్సరానికి 32 లక్షల వేతనానికి ఎంపికయ్యాడని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కేపీవీ సుబ్బయ్య, ప్రిన్సిపల్ డా.బాలాజీ, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.



## మోటారు సైకిల్ దొంగ అరెస్ట్

### – 14 మోటారు బైకులు స్వాధీనం

**రాయచోటి గ్రామీణ, జులై 3, ప్రభాతవార్త:**
ఇటీవల రాయచోటి టౌన్‌లో జరిగిన మోటారు సైకిల్ దొంగతనాలపై రాయచోటి జిల్లా ఎస్పీ కృష్ణారావు మరియు రాయచోటి డీఎస్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు రాయచోటి సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాయచోటి అర్బన్ పీఎస్ ఎస్సై భక్తవత్సలం ఈనెల 2వ తేదీన పక్కా సమాచారం మేరకు తన సిబ్బందితో రాయచోటి టౌన్ గాలివీడు రింగు రోడ్డు వద్ద రాయచోటి టౌన్‌లో దొంగలించిన మోటారు సైకిల్‌లో బుక్కే అశోక్ నాయక్ చోరీ చేసి వెళ్తుండగా అతనిని పట్టుకొని విచారించగా అతను రాయచోటి టౌన్, మదనపల్లి, తంబళ్లపల్లె, పీలేరు మరియు తిరుపతిలో 14 మోటారు సైకిళ్లను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి 14 మోటారు బైక్‌లను స్వాధీనం గతంలో అతనిపై ఉన్న 21 మోటారు సైకిల్ దొంగతనం కేసులు నమోదు అయ్యాయని అతని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు.



### ఎర్రచందనం అక్రమ రవాణాపై పోలీసుల

# ఉక్కుపాదం

- రూ.1.91 కోట్లు విలువైన 158 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- నలుగురు స్మగ్లర్లు అరెస్ట్
- మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్





**కడప క్రైం, జులై 3, ప్రభాతవార్త:**
ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామని ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న నలుగురు స్మగ్లర్లను అరెస్టుచేసి వారి వద్ద నుంచి రూ.1.91 కోట్లు విలువ చేసే దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరు–ఎర్రగుంట్ల రోడ్డు మార్గంలో ఒక మినీ లారీ రోడ్డుపై నిలబడి ఉండగా ఆ లారీని నిలిపి అందులోని నలుగురు ముద్దాయిలు పారిపోతుండగా ఎర్రగుంట్ల అర్బన్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరయ్య తన సిబ్బందితో దాడులు చేసి అరెస్టు చేయడం జరిగిందన్నారు. అందులో 44 ఎర్రచందనం దుంగలు, లారీని, ఒక ట్రాక్టర్, ఒక మోటారు బైకును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తికి దూదేకుల బాషా, పింజరి మహ్మద్, అరవోళ్ల రఫీ, శివసాయిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. చాకచక్యంగా వ్యవహరించిన ఎర్రగుంట్ల పోలీసు వారిని అభినందించడం జరిగిందన్నారు.

### కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని

## పకడ్బందీగా చేపట్టండి



**రాయచోటి గ్రామీణ, జులై 3, ప్రభాతవార్త:**
ఇంటింటి కుష్టు వ్యాధిగ్రస్థుల గుర్తింపు సర్వేని అధికారి డా.కొండయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో అదనపు డీఎంహెచ్ఓ డా.శైలజ, డీఎస్ఎంఓ డా.విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి కుష్టు వ్యాధి సర్వే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.కొండయ్య మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి ఆగస్టు 2 వరకు ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ఆశా కార్యకర్తలు, ఎంపిక చేసి శిక్షణ ఇవ్వబడిన స్వచ్ఛంద సేవకులు చేస్తారని తెలిపారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులో ఉంటాయని, మచ్చపై భాగంలో వెంట్రుకలు ఉండవని, నొప్పి ఉండదని, మిన, మిన మని మెరుస్తూ ఉంటాయన్నారు. ఒక మచ్చ నుంచి ఐదు మచ్చలు లోపు ఉంటే పాసి బాసిల్లయి అని అంటారన్నారు. ఆరు నెలలు చికిత్స, ఒక వేళ ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే మల్టీ బాసిల్లయి అని అంటారని చెప్పారు. కుష్టు వ్వ్యాధి సర్వేలో ఆశా కార్యకర్తలు, శిక్షణ పొందిన మగ వాలంటీర్, ఒక టీంగా వెళ్లి సర్వే చేస్తారని ఈ సర్వేకి ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో దేవ శిరోమణి, పీఎంఓ రవికుమార్, డీఎంఓ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**పెండ్లిమర్రి, జులై 3, ప్రభాతవార్త:**
మండలంలోని ఎల్లటూరు గ్రామానికి చెందిన మల్లికార్జునరెడ్డి(30) ఆత్మహత్య చేసుకున్నారు. వెయ్యినూతుల కోన సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు మల్లికార్జునరెడ్డి జీవితంపై విరక్తి చెందిన ఉద్యోగం పోయిందనే మనో వేదనతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బుధవారం వెయ్యినూతుల కోన వద్ద చెట్టుకు వేలాడు కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేయగా మల్లికార్జునరెడ్డిగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పెండ్లిమర్రి పోలీసులు తెలిపారు.

### నీటి కుంటలలో

## గంబూషియా చేపలు విడుదల

**పోరుమామిళ్ల, జూలై 3 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చిన్న ఎరసాల, కప్పలపల్లి తదితర గ్రామాలలోని బావులు, నీటి కుంటలలో బుధవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కమలమ్మ గంబూషియా చేపలను వదిలారు. ఈ చేపలు దోమల లార్వా నివారణ కోసం విడుదల చేయడం జరిగిందని, దీంతో దోమలు అభివృద్ధి చెందకుండా నిర్వీర్యమై ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వాటి భారీ నుంచి దూరమవుతారన్నారు. అలాగే ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది నిర్మల, శారద, హుసేనమ్మ, హరితలతో పాటు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్త నేర చట్టాలపై సమీక్ష జరగాలి

- కలెక్టరేట్ ఎదుట న్యాయవాదుల నిరసన
- కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు
- చర్చ లేకుండానే చట్టాలు చేయడం దారుణం
- ఇవి అనాగరిక చట్టాలంటూ నినాదాలు

**రాయచోటి, కడప లీగల్, జులై 3, ప్రభాతవార్త:**
పార్లమెంటులో ఎలాంటి చర్చ జరపకుండానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలపై తిరిగి సమీక్ష జరపాలని అనంతరం చట్టాల అమలు చేయడం ఆపివేయాలని రాయచోటి న్యాయవాదులు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదురుగా బుధవారం నిరసన తెలిపారు. అంతకు ముందు రాయచోటిలోని కోర్టు విధులను వారు బహిష్కరించారు. రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రెడ్డయ్య భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, సహాయ కార్యదర్శి డి.నాగముని నేతృత్వంలో కలెక్టరేట్ ఎదుట వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు తమకు అన్యాయం జరిగిందని పోలీసులకు పిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధ్యులను అదుపులోకి తీసుకొని కేసును విచారణ జరపాలని ఉండగా కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే జరిగిన సంఘటనపై పోలీసులు ప్రాథమిక విచారణ చేసిన తరువాత ఎఫ్ఐఆర్ చేయవచ్చునని నిబంధన పెట్టడం బాధితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీంతో పోలీసులకు అపరిమిత అధికారాలు వచ్చి ఇష్టం వచ్చినట్లు చేసే అవకాశం ఉందని వారన్నారు. రిమాండ్‌కు తరలించిన తరువాత 15 రోజుల్లోగా ముద్దాయిలను పోలీసులు కస్టడీలోకి తీసుకునే అవకాశం ఇప్పటి వరకు ఉండగా నూతన చట్టాలతో 90 రోజుల వరకు పోలీసులు కస్టడీలోకి తీసుకునే అధికారం ఇవ్వడం దారుణమన్నారు. ఈ నిబంధనతో చాలా కాలం వరకు ముద్దాయిలు జైల్లో మగ్గాల్సి వస్తుందన్నారు. బ్రిటీష్ వారు తెచ్చిన రాజద్రోహం చట్టాన్ని సుప్రీం కోర్టు రద్దు చేయగా కొత్త నేర చట్టాలలో దానిని మరింత కఠిన తరం చేసి దేశద్రోహం చట్టాన్ని సుప్రీం కోర్టు రద్దు చేయగా కొత్త నేర చట్టాలలో దానిని మరింత కఠిన తరం చేసి దేశ ద్రోహం చట్టంగా మార్చడం రాజ్యాంగంలోని భావ ప్రకటన స్వేచ్ఛ ఆర్టికల్ 19కి, జీవించే హక్కు ఆర్టికల్ 21కి పూర్తిగా విరుద్ధమన్నారు. ముద్దాయిలను కోర్టుకు తీసుకెళ్లే సమయంలో సంకెళ్లు వేయకూడదని సుప్రీం కోర్టు ఎన్నో తీర్పుల్లో చెప్పినప్పటికీ సంకెళ్లు వేయవచ్చుని ఏకంగా చట్టాన్ని చేయడం దారుణమన్నారు. ఇంగ్లీషులో మాత్రమే పార్లమెంటు ప్రవేశపెట్టిన ఏ బిల్లు అయినా ఉండాలని ఆర్టికల్ 348లో ఉండగా ఐపీసీ, సీఆర్పీసీ ఎవిడెన్స్‌లకు అర్థం కానీ భాషలతో వాటి పేర్లను మార్చివేసి గందరగోళం



చేశారని వారు విమర్శించారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను కానీ భారత రాజ్యాంగాన్ని కానీ ఏమాత్రం పట్టించుకోకుండా ఎవరితోనూ చర్చించకుండా తీసుకొచ్చిన కొత్త నేర చట్టాల సమీక్ష జరిగినంత వరకు ప్రజలందరూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ధనుంజయ్‌కుమార్, చిన్నయ్య, ఆనంద కుమార్, హుమాయూన్ బాషా, రవిశంకర్, ఖాదర్‌బాషా, నిరంజన్, ఖిజరలి, ఉత్తేజ్‌కుమార్, చంద్రశేఖర్, నాగాంజనేయులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం 472 సీసాలు ధ్వంసం

**నందలూరు, జులై 3, ప్రభాతవార్త:**
నందలూరు మండలంలోని ఆల్విన్ నగర్ నందు నందలూరు, చిట్వేల్ మరియు రాజంపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 27 కేసుల్లో సీజ్ చేసిన 472 మద్యం బాటిల్స్(114.661 లీటర్ల) మద్యంను అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ డాక్టర్ వి.బి రాజ్ కమల్, ఎస్.ఈ.బి.ఈ.ఎస్.వి శ్రీనివాసులు, ఆధ్వర్యంలో నమోదైన కేసుల్లోని మద్యాన్ని డోజర్ తో ధ్వంసం చేయడం జరిగిందని నందలూరు ఎస్సై అబ్దుల్ జహీర్ తెలిపారు. ఈ మద్యం విలువ రూపాయలు 71,753 /- అని ఆయన అన్నారు. ఇందులో రాజంపేట ఎస్సై వెంకటేశ్వర్లు, మరియు చిట్వేలు ఎస్సై సుధాకర్, నందలూరు ఏఎస్సై శంకర్ నాయక్, వీఆర్వో చంద్రశేఖర్ రాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## వైభవంగా వైకుంఠ నాథుడు తిరుచ్చి ఉత్సవం

**బద్వేలు అర్బన్, జూలై 3, ప్రభాతవార్త :**
పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు బుధవారం టిటిడి వేద పండితులు మనోహరాచార్యులు, ఎ.నరసింహాచార్యులు బృంధం, హరికృష్ణాచార్యులు, దినేష్‌కృష్ణ, వెంకటేశాచార్యులు, పవన్ కుమార్ చార్యుల వేద మంత్రాలతో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహించడం జరిగింది. ఉదయం 6–30 గంటలకు చతుర్థానార్చన, లక్ష్మి హయగ్రీవ హోమం, సుదర్శన నారసింహ హోమాలను నిర్వహించారు. వేద స్వస్తి, తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు. అనంతరం సాయంత్రం తిరుచ్చి ఆలయ కమిటి ఆధ్వర్యలో వాహనంలో పుర వీధులలో భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. స్వామివారికి పుర వీధులలో భక్తులు మంచినీరు వారు పోసి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. పురవీధులు స్వామివారి గోవిందనామస్మరణతో మార్మోగింది. అనంతరం ఆలయంలో భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుప్పం సుధాకర్, మాలేపాటి సుధాకర్, మడియాల జగదీష్, పరిటాల వెంకటేశ వ్వర్లు, సతీష్ , పత్తి రవి, పత్తి హరీష్, జగ దీష్‌తోపాటు పలువురు భక్తులు కమిటి సభ్యులు పాల్గొన్నారు. భక్తులకు వల్లంకొండు వెంకటరమణ, కమి టీ అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, కమిటీ సెక్రటరి గొడిసిపాటి అంకయ్య, తాతనబోయిన వెంకట సుబ్బయ్య, కంచర్ల గంగిరెడ్డి, మాడపూరు వెంకట రమణ, సిరిగిరి నారాయణ, నాగూరు సిద్దయ్య, చీ దెళ్ళ వెంకట రమణయ్య, సూరి సుబ్బారావు, కటారు పీరయ్యతో పాటు తుంగా శేషయ్యతో పాటు పలు వురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తారు జగదీ ష్, అనిత్, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, సర్వేయర్ పెంచలయ్య, సాయి, హరీష్, ధనలక్ష్మి, రుక్మిణి, ద్రాక్షాయణి దేవి తో పాటు పలువురు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.












## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం..

### – పర్యావరణాన్ని రక్షించుకుందాం..

**పులివెందుల టౌన్, జూలై 3, ప్రభాతవార్త :**
ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి.. పర్యావరణాన్ని రక్షించుకుందామని పులివెందుల మండల విద్యాశాఖ అధికారి రామానాయుడు అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం, వన్యప్రమాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే హానికరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనావుల్లా, ఫిర్‌దోస్, జహాన్, అబ్దుల్ లతీఫ్, యూనస్, మహమ్మద్ ఇక్బాల్, ప్రహ్లాద, విద్యార్థులు పాల్గొన్నారు.



# శుద్ధినీటిని అందించడమే లక్ష్యం

– మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభించిన రఘునాథరెడ్డి



**వేంపల్లె, జూలై 3, ప్రభాతవార్త :**
వేంపల్లె పట్టణంలోని కుమ్మరివీధిలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్‌వాటర్ ప్లాంటును తెదేపా వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మోటర్ స్విచ్ ఆన్ చేసి నీటిని ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి శుద్ధినీటిని అందించడమే కూటమి లక్ష్యమన్నారు. అంతకుముందుగా టీడీపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్, టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, గోటూరు నాగభూషణం, బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, రామ్‌గంగిరెడ్డి, మహబూబ్‌షరీఫ్, పోతిరెడ్డి శివ, శేషారెడ్డి, శివకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమకుమార్, కిషోర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### అతిసార వ్యాధిపై

# ప్రజలకు అవగాహన కల్పించాలి

**తొండూరు, జూలై 3, ప్రభాతవార్త :**



అతిసార వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అధికారాణ డాక్టర్ ఉమా మహేశ్వరకుమార్ తెలిపారు. తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న టీకాల శీతలీకరణ, కాన్పులగది, రోగులకు అందించే సేవలపై ఆరాతీశారు. అలాగే ఇనగలూరు ఉపకేంద్రంలో కూడా జరిగే టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడల్ట్ బీసీజీ టీకాలు 100శాతం వేయాలని, అలాగే ఈనెల మొత్తం అమలవుతున్న స్టాప్ డయేరియా కార్యక్రమంలో ఐదేళ్ల వయసు పిల్లలకు, తల్లులకు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వారిని ఉన్నత ఆసుపత్రులకు తరలించి, అతిసార వ్యాధి కారక మరణాలు లేకుండా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మా, జిల్లా కమ్యూనిటీ అధికారి మునిరెడ్డి, హెల్త్ ఎడ్యుటకేరు మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త :**



పులివెందుల–ముద్దనూరు ప్రధాన రహదారిలోని సైదాపురం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లావనూరుకు చెందిన వేణుగోపాల్ నాయుడు(33) అనే వ్యక్తి మృతి చెందారు. వేణుగోపాల్‌నాయుడు వ్యక్తిగత పనుల మీద ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుకవైపు నుండి వచ్చిన బూడిద ట్యాకరు బలంగా ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే వేణుగోపాల్‌నాయుడు మృతిచెందారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది మృతదేహాన్ని పులివెందులకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు విచారణలో వెల్లడవుతాయని తొండూరు ఎస్సై లక్ష్మినారాయణ తెలిపారు.

## రేషన్ డీలర్లు సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:**



ప్రజలకు రేషన్ షాప్ డీలర్లు సరుకులను సక్రమంగా పంపిణీ చేసేలా అధికారులు, ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష కోరారు. బుధవారం స్థానిక 13వ వార్డులోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని వార్డులలో రేషన్‌షాప్ డీలర్లు తమ షాపుల వద్దకే ప్రజలు రేషన్ కోసం రావాలని ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని, చాలామంది పేదవారు, వృద్ధులు రేషన్ షాపు వద్దకు వెల్లలేక ఇబ్బందులు పడుతున్నారన్నారని వివరించారు. ఎమ్మెల్యే వదరాజుల రెడ్డి అవినీతి రహిత పట్టణంగా చేస్తానని చెప్తూ ఉంటే ఇలాంటి కొంతమంది వ్యక్తులు ఆయనకు చెడ్డపేరు తెచ్చేలా పనిచేస్తున్నారన్నారు. వీటిన్నింటిని త్వరలోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ పంపిణీతో సంబంధం లేని ఒక వ్యక్తి డీలర్లకు ఫోన్ చేసి బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. డీలర్లతో ఏవైనా పని ఉంటే ఆఫీస్‌కు పిలిపించుకోవాలని అధికారులు వారి ఇంటి వద్దకు వెల్లడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమస్య లన్నింటిని ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఈ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

## ఈనెల 17 నుంచి తాళ్లపాకలో సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**రాజంపేట అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:**
తాళ్లపాకలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జూలై 17 నుండి 25వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు జూలై 16వ తేదిన అంకురార్పణ నిర్వహిస్తారు. జూలై 17న ఉదయం 6.28 గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం హంసవాహణ సేవ నిర్వహిస్తారు. అదేవిధంగా జూలై 18న సాయంత్రం చంద్రప్రభ వాహణం, 19న సాయంత్రం చిన్న శేశ వాహణం, 20న సాయంత్రం సింహ వాహణం, 21న సాయంత్రం నంది వాహణ సేవ జరుగుతాయి. జూలై 22న సాయంత్రం 6 నుండి రాత్రి 7గంటల వరకు అర్జిత కళ్యాణోత్సవం జరగనుంది. గృహస్థులు(ఇద్దరు) రూ.300 చెల్లించి ఈ కళ్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్థులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఆ తరువాత రాత్రి 7:30గంటలకు గజవాహణంపై స్వామి వారు విహరించనున్నారు. జూలై 23న సాయంత్రం పల్లకి సేవ, 24న సాయంత్రం 6గంటలకు పార్వేట ఉత్సవం, 25న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటలకు ధ్వజవరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు ఉదయం 8గంటలకు, సాయంత్రం 6గంటలకు వాహణ సేవలు నిర్వహిస్తారు. జూలై 26వ తేదిన పుష్పయాగం నిర్వహిస్తారు. ఉదయం 9గంటలకు శ్రీ సిద్ధేశ్వర స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేరోజుసాయంత్రం 6 నుండి రాత్రి 8గంటల వరకు పుష్పయాగం ఘనంగా జరగనుంది. బ్రహ్మోత్సవాల సంధర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికధలు, అద్యాత్మిక భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## వైబిఎన్ పల్లి యువతికి జార్జియా యూనివర్సిటిలో పీహెచ్‌డీ సీటు

**రాజంపేట అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:**



అమెరికాలోని ప్రఖ్యాత జార్జియా యూనివర్సిటిలో రాజంపేట మండలం ఎగువ బసినాయుడు గారి పల్లెకు చెందిన పోలూరు చందన సాయికి పీహెచ్‌డీ సీటు ఉ చ్ఛిత్రంగా లభించింది. ఐదేళ్ల పీహెచ్‌డీ కోర్సుకు అవసరమైన వ్యయమంతా యూనివర్సిటీనూ భరిస్తుంది. ఏడాదికి 57,516డాలర్ల మొత్తం చందనాకు ఖర్చు చేస్తారు. యూనివర్సిటి స్టైఫండ్ కూడ ఇస్తుంది. పబ్లిక్ పాలసీ రూపొందించేందుకు పీహెచ్‌డీ సీటు లభించింది. ఇదేళ్ల పరిశోధనలో పబ్లిక్ బడ్జెటింగ్, ఫైనాన్స్‌తో పాటు పట్టణ, ప్రాంతీయ ప్లానింగ్ అండ్ డెవలప్ మెంట్‌పై పరిశోధణ చేసి పీహెచ్‌డీ సమర్పించాల్సి ఉంది. ఐదేళ్ల పరిశోధణకు 20కోట్లు పైబడి చందనసాయి పై ఖర్చుచేసేందుకు పీహెచ్‌డీ సీటు ఉచితంగా లభించడం ఎంతో సంతోషంగా ఉందని చందనా సాయి తండ్రి పోలూరు దేవా పేర్కొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:**
అన్ని దానాలలో రక్తదానం మిన్న అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మహమ్మదియా కాలనీలో 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ నివాసంలో నిర్వహించిన ఆయన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌస్ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. కేకట్ కట్ చేసి ఎమ్మెల్యేకు గౌస్ అందజేశారు. కాగా కౌన్సిలర్ గౌస్ మిత్ర బృందం గౌస్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, ఈ శిబిరంలో గౌస్‌తో పాటు దాదాపు మరో 50మంది రక్తదానం చేసి మహమ్మద్ గౌస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, మునీర్, టిడిపి నాయకులు బచ్చల ప్రతాప్, మున్నా, గౌస్, రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ భాస్కర్ తదితర నాయకులు పాల్గొని గౌస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం

**ప్రొద్దుటూరు, జూలై 03, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వికసిత ఫౌండేషన్ చైర్మెన్ శూలం లక్ష్మిదేవి గారి ఆధ్వర్యంలో స్వర్గీయ ముదిరెడ్డి మల్లారెడ్డి జ్ఞాపకార్ధం ప్రొద్దుటూరు మదర్‌థెరిస్సా వృద్ధ ఆశ్రమంలో బుధవారం వృద్ధులకు అన్నదానము చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న హరితా రెడ్డి చేతులమీదుగా వికసిత ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షన పొందిన 40వార్డు వెంకట రమణమ్మ అనే పేద మహిళకు కుట్టుమిషన్ పంపిణి చేశారు. శూలం లక్ష్మిదేవి మాట్లాడుతూ పెళ్లి రోజులకు, పుట్టినరోజులకు, వర్ధంతులకు పేదలకు అన్నదానం చేయడం కానీ పేదవారికి చేయూత ఇవ్వడం గాని మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మని పాల్గొన్నారు.



## చేతులు మారిన చౌక దుకాణాలు

**దువ్వూరు, జూలై 03, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో ఉన్న 37చౌక దుకాణాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రభుత్వం బియ్యం, జొన్నలు, రాగులు, చక్కెర వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నాయి. అయితే వైకాపా ప్రభుత్వం పోయి తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో గతంలో వైకాపా అనుచరుల వద్ద ఉన్న చౌకదుకాణాలను తెలుగుదేశం పార్టీ మద్ధతుదారులకు మార్పు అయ్యాయి. 37చౌక దుకాణాలలో 7మంది రెగ్యులర్ డీలర్లు ఉండగా వారు కూడ చౌక దుకాణపు డీలర్ల పదవులకు రాజీనామ చేయడంతో వాటిని వీఆర్‌ఏల ద్వారా మార్పుచేశారు. ప్రస్తుతం మండలంలోని 37దుకాణాల్లో 1, 2 తప్ప 35చౌక దుకాణాలు తెలుగుదేశం మద్ధతుదారులకు కేటాయించారు. ప్రస్తుతం తెలుగుదేశం మద్ధతుదారుల ఇళ్ల వద్ద రేషన్ సరుకుల పంపిణీ చేపట్టారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో ఇంటివద్దకు వెల్లి రేషన్ వాహణాల ద్వారా సరుకులు ఇచ్చేవారు. అయితే ప్రస్తుతం ఆ విధానానికి స్వస్తి పలికినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చౌకదుకాణ డీలర్ల వద్దకు వెల్లి రేషన్ కార్డు దారులు సరుకులు తెచ్చుకుంటున్నారు. మండలంలో 36చౌక దుకాణాలలో పాతవారిని తొలగించి కొత్తవారిని నియమించడం విశేశం అని చెప్పవచ్చు.

# బద్వేలులో నిబంధనలు ఎత్తేసినట్లేనా

: సామాన్యులకు విద్యుత్ మీటర్లు సులభ తరమా :మట్టికి ఆంక్షలు ఎత్తేసినట్లేనా

:ప్రభుత్వాలు, అధికారులు మారారు : నిబంధనలు మారతాయా, కొనసాగుతాయా

**బద్వేలు, జూలై 3 ప్రభాతవార్త :**
గతంలో బద్వేలులో ఎక్కడా లేని విధంగా అధికారులు నిబంధనలు పెట్టి సామాన్యులను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. జిల్లాలో ఎక్కడా లేని విధంగా భూ కబ్జాలు పెరిగిపోవడంతో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో కబ్జాదారులకు హుకుం జారీ చేస్తూ కొన్ని నిబంధనలు పెట్టడం జరిగింది. డీకేటీలో గాని, రిజిష్టర్ స్థలాలలోగాని ఇండ్లు నిర్మించుకోవాలంటే అనుమతితో పాటు కరెంటు మీటరు పొందాలని తహశీల్దారు ఎన్‌ఓసీ ఇచ్చిన తర్వాతే మీటరు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్ఓసీ లేకుండా ఒక్క మీటరు కూడా జారీ చేసేందుకు లేదని, ఇలా చేయడం వలన కబ్జాలను అరికట్టవచ్చని ఆర్డీవో పథకం ప్రకారం నిబంధనలు పెట్టారు. అలాగే డీకేటీలో వెంచర్లు ఎక్కువై ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తూ ఉండడంతో స్థలాలకు ఒక ట్రాక్టర్ మట్టి కావాలన్నా అనుమతి తప్పనిసరి అని హుకుం జారీ చేశారు. మట్టిని రవాణా చేయకుండా నియంత్రించడం వలన కబ్జాలు తగ్గిపోతాయనే ఆలోచనతో నిబందనలు పెట్టారు. ఇలా పలు రకాల నిబంధనలతో సామాన్యుడిని ఇబ్బందులకు గురిచేశారు. కొన్ని నిబంధనలు కబ్జాదారుల గుండెల్లో రైల్లు పరుగెత్తించినా సామాన్యులకు మాత్రం తిప్పలు తప్పలేదు. నిజాయతీగా ఉన్న వ్యక్తి ఇల్లు నిర్మించుకుని మీటరు సంపాదించుకోవాలన్నా ఎన్ఓసీ పేరుతో పూర్తి అడ్డంకులు రావడంతోపాటు మామూళ్లు తీసుకుని కూడా ఎన్ఓసీలు ఇస్తూ ఉండడంతో ఆ నిబంధనలకు తూట్లు పొడిచినట్లు అయింది. అలాగే విద్యుత్ అధికారులు కూడా డబ్బులు తీసుకుని డబ్బులు ఇవ్వడం మొదలు పెట్టారు. ఎక్కడా లేని నిబంధనలు బద్వేలులో మాత్రమే ఉన్నాయని, అన్ని ప్రాంతాలలో కబ్జాలు జరుగుతుంటే కేవలం బద్వేలులోనే ఇన్ని నిబంధనలు పెట్టడం ఏమిటని ఒకానొక దశలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి ఆర్డీవోను ప్రశ్నించినా సరైన సమాధానం చెప్పలేకపోవడం, నాయకులు కూడా ప్రజలకు ఎలాంటి హామీలు ఇవ్వకపోవడంతో నిన్నటి వరకు సామాన్యుడు సతమతమయ్యాడు. నేడు ప్రభుత్వాలు మారాయి. అధికారులు మారారు గతంలో ఆర్డీవో పెట్టిన నిబంధనలు ఉంటాయా లేక కొత్త నిబందనలతో సామాన్యుడికి ఊరట దొరకుతుందా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. బద్వేలులో జరిగే కబ్జాలను అరికట్టాలంటే సామాన్యుడిని ఇబ్బంది పెట్టేలా నిబంధనలు ఉండకూడదని, కబ్జాదారులపై కేసులు పెట్టి నిజాయతీ పరులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుత నిబంధనలు అధికారులు అమలు చేస్తున్నాప్పటికీ ఇదే కొనసాగితే మాత్రం ప్రజలు మార్పు కోరుకుని ప్రభుత్వాలను మార్చినపుడు ఇలాంటి సంఘటనలు జరిగితే మాత్రం తిరగబడే పరిస్థితి వస్తుందని కొంతమంది అంటున్నారు. ఒక పద్ధతి ప్రకారం, నిబంధనల ప్రకారం న్యాయం చేకూరాలే తప్ప అందరినీ భూ కబ్జాదారులుగా కట్టబెట్టి అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తే మాత్రం ప్రజలను పూర్తిగా ఇరకాటంలో పడిన పరిస్థితి ఏర్పడుతుంది. రోజురోజుకు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో నివాసాలు ఎక్కువ అవుతున్నాయి. నివాసాలకు తగ్గ అనుమతులు రావాలంటే నిబందనలు తొలగిపోతే నిర్మాణాలు పెరిగి పట్టణం బస్తీ అయ్యే అవకాశం లేకపోలేదు. కొత్త ప్రభుత్వం మరియు కొత్త అధికారులలో ఎలాంటి మార్పులు జరుగుతాయోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.



# అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

**రాజంపేట అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:**



రాజంపేట పట్టణం జాతీయ రహదారిలోని మణికంఠ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప, అన్నపూర్ణ దేవి, సుబ్రమణ్యం స్వామికి కూడ శివ ఆచారి దంపతులతో ఆలయ గురుస్వామి సత్యనారాయణ పంచామృత అభిషేకాలు చేయించారు. ప్రతి సోమవారం కూడ ఆలయంలో అయ్యప్పస్వామి మూల విరాట్టుకు భక్తులు పూజా సామాగ్రి తీసుకొస్తే ఆలయ అర్చకుడు అభిషేకాలు చేస్తారన్నారు. రాజంపేట పరిసర ప్రాంత భక్తులు పుట్టినరోజున, మ్యారేజ్ డే లాంటి సందర్భాలలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసుకొని స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ప్రత్యేక పూజల కోసం 9440429280, 9440521375 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## రాజంపేట-పీలేరు మధ్య బస్ సర్వీస్

**రాజంపేట అర్బన్, జూలై 03, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా రాజంపేట డిపో నుండి సానిసాయి, టి.సుండుపల్లి మీదుగా పీలేరు వరకు ఆర్టీసి బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కూటమి నేతలు కోరారు. ఈ మేరకు మంగళవారం రాజంపేట రమణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రయాణీలకులు సౌకర్యార్ధం కోసం ఆర్టీసి బస్సు సర్వీసులను నడుపుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం లీగల్ సెల్ అధ్యక్షుడు టి.లక్ష్మి నారాయణ రాయచోటి ఆర్టీసి ఆర్ ఎం రాము ఫోన్ ద్వారా సంప్రదించి రాజంపేట నుండి అమరావతికి కొత్తగా సర్వీసులు ఏఅర్పటుచేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఒక స్లీపర్ బస్సు కూడ నడిపించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జనసేన నేత రామా శ్రీనివాసులు, లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, తెలుగుదేశం సీనియర్ నాయకులు గీతాంజలి, రమణ, మాజీ టీడీపీ అధ్యక్షుడు టి.సంజీవరారు, రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండా శ్రీనివాసులు, జనసేన యువనేత అబ్బిగారి గోపాల్, యస్సీ సెల్ నాయకులు మంద శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులకు మానవతా ధృక్పధంతో ఆదుకున్న పోలీసులు

**ముద్దనూరు, జూలై 03, ప్రభాతవార్త:**




ముద్దనూరు పోలీసులు అనారోగ్యంతో ఉన్న వృద్ధ దంపతులకు మానవతా ధృక్పధంతో సీఐ దస్తగిరి ఆదేశాల మేరకు పోలీసులు యర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామ సమీపంలో ఉన్న ఎద్దుల శేశమ్మ అనాధశ్రయానికి తరలించారు. పెద్ద దుద్యాల గ్రామానికి చెందిన రాచమల్లు నారపరెడ్డి, రాముల్మ దంపతులకు కూతురు తప్ప కుమారులు లేరు. ఏకైక సంతానం అవడంతో ఎంతో గారాబంగా పెంచి పెద్ద చేసి వివాహం జరిపించారు. అనారోగ్యంతో కనీసం కూర్చునే స్థితిలో లేని తండ్రి, తల్లిని ఆదరించాల్సింది పోయి చీదరించుకోవడంతో వారు మానసిక వేదనతో తల్లడిల్లిపోయారు. స్థానికుల సమాచారంతో సీఐ దస్తగిరి అనాధగా ఉన్న వృద్ధ దంపతులను అనాధ శరణాలయానికి తరలించడంలో ముఖ్య పాత్ర పోషించిన రవికుమార్, త్రివేది, ఓబులేస్ పోలీసులకు కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రత్యేక ముద్దనూరు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## వైసీపీ నేత శివారెడ్డి మృతికి నివాళులు

**ముద్దనూరు, జూలై 03, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలం వేల్పుచర్ల గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శివారెడ్డి గుండెపోటుతో మంగళవారం నాడు మరణించిన విశయం తెలుసుకొని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి బుధవారం తమ స్వగృహం నందు శివారెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా ముద్దనూరు మండలంలోని వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఘర్షణ పడి 9 మందికి గాయాలు

**ముద్దనూరు, జూలై 03, ప్రభాతవార్త:**





ముద్దనూరు మండలంలోని బడుగువారి పల్లె ఎస్సీ కాలనీలో బుధవారం రాత్రి ఇరు కుటుంబాల వారు గొడవపడి తొమ్మిది మంది గాయాలైన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు బడుగు వారి పల్లె గ్రామానికి చెందిన సుబ్బగాళ్ల వనజ భర్త కొషనపల్లి మునిరాజా ఇరువురు గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరు గత రెండు రోజుల నుండి భార్యభర్తలు ఇంటిలో గొడవ పడుతూ ఉండగా ఇరు కుటుంబాల వారు సర్ది చెబుతున్న సంధర్భంలో మాట మాట పెరిగి ఇరు కుటుంబాల వారు దాడి చేసుకున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరు కుటుంబాల వారిని చెదరగొట్టి గా యపడిన వారిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి కొందరిని, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి కొందరిని 108వాహణంలో తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దస్తగిరి తెలిపారు.

## మంచినీరు, డయేరియా సమస్యలపై సమీక్ష

**దువ్వూరు, జూలై 03, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో మంచినీరు, సీజనల్ వ్యాధులు డయేరియా వంటి అంశాలపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలలో ఎంపీడీఓ సుగుణ శ్రీ, తహసీల్దార్ ఉమారాణి, ఈఓపిఆర్డి శివప్రసాద్, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, తహసీల్దార్‌లు మాట్లాడుతూ గ్రామాలలో వర్షాలు వచ్చినందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల పరిశుభ్రత చర్యలు పాటించాలన్నారు. అలాగే ఓవర్‌హెడ్ ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం డయేరియా నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించిందని అందువల్ల వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, డీఎంహెచ్‌వోలు నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌లలో అధికారులు పాల్గొన్నారు.

# నేటి బంద్‌కు ఏపీఎస్‌ఎఫ్ సంపూర్ణ మద్దతు

**గాలివీడు, జులై 3(ప్రభాతవార్త):**

ఈ నెల 4వ తేదీన కేజీ టు పీజీ విద్యాసంస్థల దేశ వ్యాప్త బంద్‌కు ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్(ఏపీఎస్‌ఎఫ్) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లుఉ ఏపీఎస్‌ఎఫ్ ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు ఇందుకు పూర్తి సహకారం అందించి దేశవ్యాప్త బంద్‌ను జయప్రదంచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీకర్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు

# నేడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి

**రామసముద్రం, జులై 3 ప్రభాతవార్త:**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు గురువారం పుంగనూరులోని గోకుల్ సర్కిల్‌లో క్షత్రియ సంఘంచే ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు ఆసంఘం అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పుంగనూరు, రామసముద్రం, చౌడేపల్లి, సోమల, పెద్దపంజాణి ఇతర మండలాలకు చెందిన క్షత్రీయ వంశస్థులు సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# రుణలోన్ యాప్‌లను నమ్మొద్దు

**ప్రొద్దుటూరు క్రైం, జులై 3, ప్రభాతవార్త:**

రుణాలు ఇస్తామని చెప్పే రుణ లోన్ యాప్‌లను నమ్మొద్దని ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ పేర్కొన్నారు. యువతను, ఉద్యోగులను ఈ రుణ యాప్‌ల ద్వారా కానీ, పెట్టుబడి పెడితే అధిక మొత్తం వస్తుందని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన ప్రజలను హెచ్చరించారు.

# ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి



**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను పారదర్శకంగా చేయాలని డ్వామా పీడి ఎల్‌సి.మద్దిలేటి తెలిపారు. బుధవారం సిఎల్‌ఆర్‌సి కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ పథకం 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పీడి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు గ్రామీణ ప్రాంతాల్లో సక్రమంగా చేయించి రికార్డులను పూర్తి స్థాయిలో నిర్వహించాలని సూచించారు. రైతులు పండ్లతోటల పెంపకం, కూలీలకు ఉపాధి కల్పించేందుకు పనులు చేపట్టాలన్నారు. డిఆర్‌డిఏ పీడి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్‌టిఆర్ పించన్ కార్యక్రమం సక్రమంగా జరిగిందన్నారు. సామాజిక తనిఖీల్లో ఎలాంటి పొరపాట్లు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఎంపిడిఓ భానుప్రసాద్, ఏఈఓ ప్రకాష్, ఏపిడి మధుబాబు, ధర్మరాజు, ఏపిఓ జి.సుబ్రమణ్యం, పివి.రమణ, మూర్తి, ఉపాధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కొప్పల వీరప్రసాద్



**పెండ్లిమర్రి, జులై 3, ప్రభాతవార్త:**

నందిమండలం గ్రామానికి చెందిన కొప్పల వీరప్రసాద్ బుధవారం పదవీ విరమణ పొందారు. విద్యుత్తు శాఖలో ఈయన గ్రేడ్-2 ఉద్యోగి విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డీలర్ పంగా చంద్రశేఖర్, డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు పంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరిఅని విద్యుత్తు శాఖలో వీరప్రసాద్‌కు మంచి పేరు ఉందని విధుల పట్ల అంకిత భావంతో పనిచేశారని ఆయన సేవలు కొనియాడారు. కుటుంబ సమేతంగా హాజరై ఆయనకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖాధికారులు, నందిమండల ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# రీజియన్‌లో ఆర్టీసి వన్‌డిపో ఓఆర్‌లో ఫస్టు



**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**

ఆర్టీసి రీజియన్‌లో డిపోల్లో ఓఆర్ సాధించడంలో మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో 70.29 ఓఆర్ సాధించి రీజియన్‌లోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం మదనపల్లె టూడిపో గ్యారేజ్ నందు గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్‌నెలలో వన్‌డిపో ఓఆర్ సాధించడంలో ప్రథమ స్థానం నిలవగా, రెండవ డిపో 68.25ఓఆర్ సాధించి రెండవ స్థానంలో నిలిచిందన్నారు. జులైనెలలో కూడా 70కంటే ఎక్కువ ఓఆర్ సాధించి రీజియన్‌లోనే రెండు డిపోలను ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉంచాలని తెలిపారు. రెండు రోజుల క్రితం మదనపల్లె టూడిపో గ్యారేజ్‌ను డిప్యూటి సిఎంఈ సందర్శించి అవసరమైన మెటిరీయల్స్‌న తెప్పించుకునేందుకు అధికారులతో మాట్లాడారన్నారు. త్వరలోనే డిపోకు కొత్తబస్సులు వస్తాయన్నారు. అన్ని మార్గాల్లో రిక్వెస్టు స్టాపింగ్‌ల్లో ప్రయాణీకులను ఎక్కించుకోవాలన్నారు.

# కుక్కల భాబోయ్..కుక్కలు

## మండల వాసులు బెంబోలు

**నిమ్మనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె వాసులు కుక్కలబెడదతో బెంబేలెత్తుపోతున్నారు. ప్రధానరహదారుల్లో కుక్కలు గుంపులు, గుంపులుగా తిరుగుతూ కనిపించిన వారిపై దాడికి ప్రయత్నిస్తున్నాయి. రాత్రి వేలల్లో ద్విచక్రవాహనదారులు వెంటపడుతూ తరుముతున్నాయి. దీంతో పలువురు ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి బోల్తాపడి గాయపడిన సంఘటనలు కోకొల్లలు, అలాగే విద్యార్థులపై విరుచుకుపడుతున్నాయి. ఎక్కడ చూసినా కుక్కలు స్వైరవిహారం చేస్తుండడంతో స్థానికులు, పాదచారాలు భయపడుతున్నారు. ఇలాంటి కుక్కలను పంచాయితీ అధికారులు స్పందించి కుక్కలను బందించి దూరంగా వదిలివేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు





**రాయచోటి, జులై 3, ప్రభాతవార్త:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో స్థానిక చౌడేశ్వరి గుడి వద్ద జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్లాస్టిక్ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ శివారెడ్డి తెలిపారు. అనంతరం జిల్టీ కోఆర్డినేటర్ లయన్ హరినాథ్‌రెడ్డి, సీనియర్ లయన్స్ సభ్యులు లయన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ యొక్క అత్యంత ముఖ్యమైన లోపాలలో దాని పర్యావరణ ప్రభావం ఒకటి. ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సమస్య పల్లపు ప్రదేశాలు, నీటి వనరులు మరియు సహజ పరిసరాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ప్లాస్టిక్‌లు కుళ్లిపోవడానికి వందల నుంచి వేల సంవత్సరాలు పట్టవచ్చు. కావునా ప్లాస్టిక్ వాడకం తగ్గించి ప్లాస్టిక్ రహిత సహజంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు లయన్ నాగార్జున ఆచారి, లయన్ చాన్ బాషా, కార్యదర్శి లయన్ ఇందాద్ అహ్మద్, లయన్ ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

**కలికిరి, జులై 3, ప్రభాతవార్త:**



మండలంలోని పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. బుధవారం మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ సచివాలయాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది సమయపాలనపై ఆరా తీశారు. అనంతరం సచివాలయ సిబ్బందికి సంబంధించి డైలీ రిపోర్టులను సంతకాల రిజిస్టరును మూమెంట్ రిజిస్టరును పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. సమస్యలపై సచివాలయాలకు వచ్చే ప్రజలతో వినయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. అదే విధంగా పంచాయతీ పరిధిలో మంచినీటి సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు, అంటువ్యాధులు రాకుండా అందరూ సమన్వయంగా విధులు నిర్వహించి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, డిజిటల్ అసిస్టెంట్ పాపయ్య, కార్యదర్శి జనీఫా రాణి, ఏఎన్ఎం రమాదేవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి, సర్వేయర్ సుఫియాన్, మహిళా పోలీసు ద్రాక్షాయణి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండలో
# భక్తుల శివనామ సంకీర్తన

**తంబళ్లపల్లె, జులై 3, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం పలు ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది కళాకారులు, భక్తులు శివనామ సంకీర్తన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గ పరిధిలోని కళాకారులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండపై వెలసిన గౌరీమాత ఆలయం, వినాయకుని గుడి, వీరన్న గెవి, ఎలకతీర్థం, భగీరథి, నిచ్చెనకొండ వెలుగు మల్లమ్మ ప్రాంతాల్లో పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. అనంతరం స్వామి వారి ఆలయంలో భక్తులు, కళాకారులు స్వామి వారి శివనామ సంకీర్తన ఆలపించారు.



# వైభవంగా ఎర్రగుంట్ల గంగమ్మ జాతర

**తంబళ్లపల్లె, జులై 3, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శివపురం రోడ్డులో గల స్థానిక ప్రజల ఆరాధ్య దైవం ఎర్రగుంట్ల గంగమ్మ జాతర స్థానిక ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఉదయం గంగమ్మకు ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించి అనంతరం తంబళ్లపల్లె పురవీధుల్లో గంగమ్మ తల్లిని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె మండల కేంద్రంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో పెద్దఎత్తున దీలు బోనాలు ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి దీలు బోనాలు సమర్పించారు. సాయంత్రం చాందిని బండ్ల మెరవణి, విద్యుత్తు దీపాలంకరణ, బాణాసంచా పేలుళ్లతో పాటు చెక్కభజనలు, కోలాటాలు, ప్రత్యేక వాయిద్య బృందాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక

**పీలేరు, జూలై 03 ప్రభాతవార్తః**

స్థానిక తిరుపతిరోడ్డు మార్గంలోని విద్యుత్ కార్యాలయంలో తిరుపతి ఎస్ఈ సురేంద్రనాయుడు ఆదేశాల మేరకు బుధవారం పీలేరు డివిజన్ పరిధిలోని పీలేరు, పీలేరురూరల్, కలికిరి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుంచి వచ్చిన రైతుల సమస్యలను గుర్తించి పీలేరు డివిజన్‌లోని ఏడీలకు పి.శ్రీనివాసులు, శంకర, శివయ్య డివిజన్ ఏఈ రామమూర్తి, గురుశంకర్ ల ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఇందుమూలంగా వచ్చిన 12 సమస్యలను ఈఈ మునిశంకర్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు.



# వెల్డింగ్ కార్మికుడికి ఆర్థికసాయం



**పీలేరు, జూలై 03 ప్రభాతవార్తః**

పట్టణంలోని చిత్తూరురోడ్డు మార్గంలోని బండకిందపల్లెకు చెందిన లాల్‌బాషా వెల్డింగ్ షాపులో పనిచేసే నాగూర్‌బాషా అనారోగ్యం కావడంతో పట్టణంలోని సహారా వెల్డర్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు తరఫున రూ.52వేలు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. పట్టణంలోని ఎస్‌కేడీ నగర్‌కు చెందిన నాగూర్‌బాషా కొద్దిరోజులుగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం తెలియడంతో స్పందించిన సహారా వెల్డర్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బోదేషా, ఖాదర్‌వల్లి సంఘ సభ్యుల వద్ద రూ.52వేలు వసూలు చేసి లాల్‌బాషాకు అందజేసి కార్మికుడిని ఆదుకోవడం జరిగిందని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కమిటీ సభ్యులు బాబా అలీ, ఇర్ఫాన్, తన్వీర్ పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్
# జయప్రదం చేయండి

**పీలేరు, జూలై 03 ప్రభాతవార్తః**



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైంది. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాసాలతో బాధ్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారు. నీట్ పరీక్షా లీకేజీ తెరవెనుక కుంభకోణం, నీట్, -పీజీ పరీక్షను 12 గంటల ముందు వాయిదా వేయడం యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది. నీట్ స్కామ్స్‌పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. దానికి కొనసాగింపుగా జూలై 4న అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ పిలుపునిచ్చారు.

# లక్కీడిప్ విజేతలకు బహుమతులు పంపిణీ



**పీలేరు, జూలై 03 ప్రభాతవార్తః**

స్థానిక ఆర్టీసీ బస్సు డిపో పరిధిలోని సోమల-కలకడ, పీలేరు-సుండుపల్లె మార్గాలలో ప్రయాణించే ప్రయాణికుల ఆదరణకోసం స్థానిక డిపోమేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో బుధవారం లక్కీడిప్ నిర్వహించారు. ఆమార్గాలలో ప్రయాణించే ప్రయాణికులు చేయవలసినది వారు ప్రయాణం చేసిన టిక్కెట్ వెనుక వారి పేరు సెల్‌నెంబరు వేసి బస్సులో ఉన్న బాక్సులో వేయవలెను. స్థానిక మౌర్య కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో శ్రీదేవులపల్లె మౌర్యారెడ్డి తమ స్వహస్తాలతో ఆమార్గాలలో ప్రయాణించిన వారి టిక్కెట్లు లక్కీడిప్ ద్వారా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సోమల - కలకడ మార్గంలో ప్రథమ బహుమతి రెడ్డెమ్మ, ద్వితీయ బహుమతి షిఖ, మూడవ బహుమతి సాంబశివ, పీలేరు- సుండుపల్లె ప్రథమ బహుమతి మునిరాజ,రెండవ బహుమతి భూదేవి, తతీయ బహుమతి గౌతమిలకు డాక్టర్ మౌర్యా రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

## మేడికుర్తి పీహెచ్‌సీ పరిధిలో
# 2290 మందికి బీసీజీ టీకాలు



**కలికిరి, జులై 3, ప్రభాతవార్త:**

మండలంలోని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2290 మందికి బీసీజీ టీకాలు వేసినట్లు మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.చిన్నరెడ్డప్ప, డా.కావ్యగంధ. ఈ సందర్భంగా వైద్యాధికారిణి కావ్యగంధ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారు ప్రతి ఒక్కరూ బీసీజీ టీకాలు వేసుకోవాలన్నారు. గత 2 సంవత్సరాల ముందు క్షయ వ్యాధికి చికిత్స చేయించుకున్న వారు టీకాలు వేసుకోవచ్చన్నారు. అదే విధంగా బీఎంఎల్ 18ఎం కన్నా తక్కువ ఉన్న వారు కచ్చితంగా టీకాలు వేసుకోవాలన్నారు. అదే విధంగా షుగర్ వ్యాధిగ్రస్థులు ఈ టీకాలు వేసుకోవాలని ఆమె తెలిపారు. బీసీజీ టీకాల కార్యక్రమం ఆగస్టు మొదటి వారం వరకు ప్రభుత్వం టీకాలు వేసే విధంగా వైద్యసిబ్బందిని ఆదేశించిందన్నారు. ఈ అవకాశాన్ని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం మర్రికుంటపల్లె పంచాయతీ, పెద్దయల్లంపల్లెలో వైద్య సిబ్బంది వేస్తున్న బీసీజీ టీకాల వ్యాక్సిన్ కార్యక్రమాన్ని వైద్యాధికారిని కావ్యగంధ తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ షాహిదా, ఆశా కార్యకర్తలు ఖాదర్‌బీ, సుమలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయం కోసమే కొత్త కమిటి




**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**

కార్మికులకు న్యాయం చేసేందుకే కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగిందని స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షులు నందగోపాల్, ఉపాధ్యక్షులు ఎం.క్రిష్ణారెడ్డిలు తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్పిన్నింగ్‌మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గతనెల 26న యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి 207మంది సభ్యులు హాజరు కావడం జరిగిందన్నారు. పాత కమిటీ గత పదేళ్ళుగా ఎలాంటి సర్వసభ్య సమావేశాలు నిర్వహించలేదని, ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకొని కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కమిటీలో అడ్వయిజర్‌గా వి.సధాశివారెడ్డి, జనరల్ సెక్రటరి జి.భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు ఎస్.సుధాకర్‌రెడ్డి, జి.రామసుబ్బారెడ్డి, ఎం.చెన్నారెడ్డి, శివమల్లప్పనాయుడు, ఎంకె.మునిరత్నం, ఎం.భాస్కర్‌రెడ్డి, కోశాధికారి కె.రవిచంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో అక్రమంగా రవాణా అవుతున్న ఇసుకను అరికట్టాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఓ ప్రకటనలో తెలిపారు. నిమ్మనపల్లె ప్రాజెక్టు ఏరునుంచి ప్రతి రోజూ టిప్పర్లతో ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మదనపల్లెకు తరలించి లక్షలాది రుపాయలు సొమ్ము చేసుకొంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి భూగర్భజలాలు పెంపొందించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్నారు. పట్టణ సమీపంలోని సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నుంచి కూడా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదన్నారు. ఇసుక అక్రమ వాహనాలపై దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు

**మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :**



రాష్ట్ర విద్య, ఐటిశాఖామంత్రి నారాలోకేష్‌ను అన్నమయ్యజిల్లా ఉపాధ్యక్షులు తుమ్మచెట్లపల్లె సూరి, కురబలకోట మండల అధ్యక్షులు వైజి.సురేంద్రలు కలిశారు. తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి సూచనల మేరకు వారు మంత్రిని కలిసినట్లు తెలిపారు. నియోజకవర్గం కురబలకోట మండలంలో ముదివేడు క్రాస్ నందు పిహెచ్‌సి ఆసుపత్రి, మైనార్టీ పిల్లలకు రెసిడెన్సీయల్ స్కూల్, టిటిడి కళ్యాణ మండపం మంజూరుకు మంత్రిని విన్నవించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి వెంటనే పరిహారం ఇవ్వాలని విన్నవించామని తెలిపారు.

# తంబళ్లపల్లెను ఆదుకోవాలని మంత్రికి ఫిర్యాదు

**తంబళ్లపల్లె, జులై 3, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం గత వైకాపా పాలనలో పూర్తిగా వెనకబడిందని అన్ని రంగాలుగా తంబళ్లపల్లె మండలాన్ని ఆదుకోవాలని మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు ఉత్త మారెడ్డి, మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌రెడ్డితో పాటు టీడీపీ నాయకులు మంగళవారం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి కలిసి తంబళ్లపల్లెలోని రోడ్డు, శాశ్వత తాగునీటి సమస్య, సాగునీటి ప్రాజెక్టుల సమస్యలు, నిరుద్యోగ సమస్య, ఉపాధి అవకాశాలు, పంచాయతీలలో మౌలిక సదుపాయాలు, ఇంకా పలు సమస్యలపై మంత్రికి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాయకులతో మాట్లాడుతూ తెదేపా కార్యకర్తలు విబేధాలు మరిచి ఐకమత్యంతో కలిసి రావాలని సీఎం చంద్రబాబునాయుడు సహకారంతో తంబళ్లపల్లె సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హర్షద్వానాల మధ్య హామీ ఇచ్చారు.



# "గంభీసియా చేపలు విడుదల"



బద్వేల్,జులై 03, ప్రభాతవార్త:
బద్వేల్ మండలంలోని మున్సిపాలిటీ మరియు బ్రహ్మంగారిమఠం పరిధిలోని నీటి కుంటలపై అనంతరాజుపురం కోనేరు నందు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కుంట నందు,ఫారెస్ట్ ఆఫీసర్ కుంట నందు, నాగల చెరువు నందు, ఆర్టీసీ బస్టాండ్ నందు,బ్రహ్మా నగర్ ప్రాజెక్టు నందు దోమ లార్వా నివారణ కోసం డాక్టర్ జై వినయ్ కుమార్,మరియు బద్వేల్ మున్సిపల్ కమిషనర్, సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ ఆధ్వర్యంలో గంభీసియా చేపలను విడుదల చేయడమైనది,ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ మాట్లాడుతూ దోమల నివారణ మరియు లార్వా నివారణ కోసం గంభీసియా చేపలు,బాగా అభివృద్ధి చెంది లార్వా నివారణ చేయ బడును పేర్కొనడమైనది,డాక్టర్ జే వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ మరియు వారి సిబ్బంది సబ్ యూనిట్ ఆఫీసర్ డ్రహ్మాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ రావు మరియు ఏ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.



# విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

జమ్మలమడుగు, జులై 3, ప్రభాతవార్త:




నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని కోరుతూ జులై 4న దేశ వ్యాప్తంగా జరిగే విద్యా సంస్థల బంద్‌ని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నవీన్ తెలిపారు. బుధవారం విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్‌కు సహకరించాలని కోరుతూ బంద్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షా నిర్వహణలో అక్రమాలు జరిగాయని స్వయానా కేంద్రమే ఒప్పుకుందన్నారు. కానీ సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దీని వలన 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఎన్‌టీఏ పూర్తిగా విఫలం చెందిందన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అఖిల భారత కమిటీలు బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. కావున విద్యార్థులు, విద్యా సంస్థల యాజమాన్యాలు బంద్‌కు సహకరించాలన్నారు.

# నీలి...నీలి ఆకాశం తెల్లటి మేఘాలతో దర్శనం



రామసముద్రం, జులై 3 ప్రభాతవార్త:
సృష్టిలో ప్రకృతి చాలా విచిత్రమైంది. ఎందుకంటే పగలు వెలుగు, రాత్రి చీకటి, ఎండా, వర్షం, గాలి ఇంకా ఎన్నో రకాలుగా వాతావరణంలో కనపడుతాయి. ఇటీవల మేఘావృతం ఏర్పడి వర్షం పడకుండా తేలిపోతోంది. ఇలా బుధవారం ఆకాశంలోని మేఘాలు మబ్బులుగా ఏర్పడిన వెంటనే ఆకాశం నీలి రంగు ఉండడం అందులో తెల్లటి మేఘాలు మంచుకొండల్లా కనిపించడంతో ఈ అందమైన దృశ్యాన్ని ప్రభాత వార్త రామసముద్రం రిపోర్టర్ వళ్ళాల రాజు క్లిక్ మనిపించారు.

## నవభారత్ ,పెర్లివైజల్స్

# సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన




బ్రహ్మంగారిమఠం, జూలై 3 ప్రభాతవార్త :
మండల ప్రజలకు రైతులకు నవభారత్ పెర్లివైజల్స్ సేంద్రియ ఎరువులపై కంపెనీపై అధికారులు వెంకటక్రిష్ణ, వ్యవసాయాధికారి నాగేంద్ర రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ రసాయ ఎరువులను ఎలా ఉపయోగించుకునేదానిపై వివరించారు. అలాగే రాష్ట్రంలో అధికంగా నవభారత్ పెర్లివైజల్స్ సేంద్రియ ఎరువులపై రైతులు పంట పొలాలు కావలసిన రసాయన సేంద్రియ ఎరువులు వాడకంపై నమ్మకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కువ శాతం తక్కువ డబ్బుతో సేంద్రియ రసాయని ఎరువులు వాడకాలపై రైతుకు నమ్మకం ఉన్న విధంగా పంటకు కావలసిన ఎరువుల వాడకాలపై అవగాహన కల్పించారు. మొక్క ధృఢంగా సూక్ష్మ జీవులను పంట నాణ్యతపై జింకు తదితర ఎరువులపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం నమ్మకం అంటే ఎరువు నవభారత్ సేంద్రియ ఎరువులు కంపెనీపై ప్రజలు నమ్మకం ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తల్లికి ప్రత్యేక పండగ సీమంతం

చిట్వేలి, జులై 3, ప్రభాతవార్త:
ప్రతి తల్లికి సీమంతం వేడుక ఒక ప్రత్యేక పండగని మండల ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి పేర్కొన్నారు. బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాజుకుంట సచివాలయ పరిధిలోని 15 మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీపీవో రాజేశ్వరి మాట్లాడుతూ తల్లి సౌభాగ్యాన్ని, బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ చేసే అపురూప ఘట్టం సీమంతం అన్నారు. ప్రతి గర్భిణీకి పసుపు కుంకుమ వేసి మిఠాయిలు, జాకెట్టు తాంబూలాలను అందించారు. సంపూర్ణ ఆరోగ్యంతో పండంటి బిడ్డను ప్రసవించాలని ప్రతి తల్లిని దీవించారు. డిప్యూటీ తహసీల్దారు సుమని మాట్లాడుతూ సామూహిక సీమంతాలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఇంత ఘనంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎన్.చంగమ్మ, గ్రేడ్-1 సూపర్‌వైజర్లు వసుందరమ్మ, విశాలాక్షి, సురేఖారాణి, జీఎం ఎస్.శోభ, ఏఎన్ఎం పరిదా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్లు మాధవి, సుబ్బలక్ష్మి, శ్రీదేవి, రాజేశ్వరి, హెల్పర్లు, ఆశావర్కర్లు సక్కుబాయి, బాలమ్మ, మనోజ్ఞ, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



# లక్ష రూపాయల ఆర్థిక సహాయం యాదవ సంఘం



అట్లూరు, జులై 3,ప్రభాతవార్త:
కామసముద్రం గ్రామానికి చెందిన ఈటె అయ్యవారయ్య 35,ఏడాది క్రితం కువైట్ కి వెళ్ళాడు భార్య లక్ష్మమ్మతో పాటు ఒక కుమారుడు ఒక కుమార్తె తల్లి తండ్రులు ఉన్నారు.మే నెల 23న కువైట్లో పనిచేస్తుండగా ఒక్కసారి గుండెపోటుకు గురై అక్కడికి అక్కడే కుప్పకూలి మృతి చెందాడు అయ్యవారయ్య కుటుంబానికి పెద్దదిక్కు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు బ్రతుకు భారమైంది.చిన్న వయసులోనే మృతి చెందడంతో తమ కుమారులను చదివించుకుండే స్తోమెత లేక భార్య లక్ష్మమ్మకు సహాయం కోసం కువైట్ యాదవ్ సంఘాన్ని ఆశ్రయించింది.స్పందించిన కువైట్ యాదవ్ సంఘం అధ్యక్షులు చల్ల బాబు యాదవ్, అట్లూరు మండల కువైట్ యాదవ్ సంఘం అధ్యక్షులు ఆవుల పోలు మున్నయ్య యాదవ్ ఆ కుటుంబానికి లక్ష రూపాయల విరిళాన్ని పంపించారు.బద్వేల్ నియోజకవర్గ యాదవ్ సంఘం పది సంవత్సరాలుగా ఎన్నో విధాలుగా ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు.

## అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను

# సమర్థవంతంగా నిర్వహించండి

– ప్రయోగ పద్ధతిలో పాఠ్య బోధన చేయండి

– కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు రాఘవరెడ్డి పిలుపు




రాయచోటి గ్రామీణ, జులై 3, ప్రభాతవార్త:
రీజియన్ లెవెల్ అటల్ ల్యాబ్‌ల వర్క్‌షాప్ మాసాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కడప ఆర్జేడీ రాఘవరెడ్డి, అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ రాఘవరెడ్డి మాట్లాడుతూ మూస పోసిన బోధన విధానానికి స్వస్తి పలకాలని, ప్రయోగాలు నిర్వహిస్తూ పాఠ్య బోధన జరపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఉపయోగించుకొని విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలను పెంపొందింపజేస్తూ నూతన ఆవిష్కరణలను రూపొందించాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ రాయలసీమ పరిధిలోని 10 జిల్లాల సైన్స్ అధికారులకు, హబ్ ఏటిఎల్ ప్రధానోపాధ్యాయులకు, ఇన్‌ఛార్జి టీచర్లకు నేటి నుంచి 3 రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోందన్నారు. ప్రతి జిల్లా నుంచి ఒక హబ్ అటల్ టింకరింగ్ ల్యాబ్ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహింపజేసినట్లు చేయడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశమన్నారు. పూనేకి చెందిన విగ్యాన్ ఆశ్రమం కు చెందిన వెంకటేష్, హేమలు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, ఏఎంఓ షమీవుల్లా, డీసీఈబీ సెక్రటరీ నాగమునిరెడ్డి, నోడల్ టీచర్ ఆంజనేయులు, గ్రేటర్ రాయలసీమ 10 జిల్లాల నుంచి హబ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా సైన్స్ అధికారులు, అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌ఛార్జి టీచర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

పులివెందుల రూరల్, జూలై 3, ప్రభాతవార్త :
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని భాజపా జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. సింహాద్రిపురం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద బుధవారం తహసీల్దారుతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని బుద్ధజయంతి పార్క్‌లో ఒక రావిచెట్టు నాటి ఏక్ ఫేడ్ మాకి నామ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూన్ 23 శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ జయంతి నుండి జూలై 6 శ్యామ్‌ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి వరకు ఏక్‌ఫేడ్ మాకీ నామ్ కార్యక్రమాన్ని నిర్వహించి జాతీయ వ్యాప్తంగా భాజపా నాయకులు పాల్గొని విరివిగా చెట్లు నాటాలని నిర్ణయించడం జరిగిందని, అందులో భాగంగానే చెట్లు నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ భాజపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## నేడు మైదుకూరులో

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

కడప వైద్యవిభాగం, జులై 3, ప్రభాతవార్త:
మైదుకూరులోని సునీల్ ఫిజియోకేర్‌లో జులై 4వ తేదీ ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వమిస్తున్నట్లు సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఛైర్మన్ డా.ఎన్.సతీష్‌రెడ్డి తెలిపారు. ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరానికి విచ్చేసే వారిని ప్రముఖ ఐవీఎఫ్ స్పెషలిస్టు డా.వై.ప్రమోద ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అపాయింట్‌మెంట్ కోసం 7995629110 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

బద్వేలు అర్బన్, జూలై 3, ప్రభాతవార్త :



పట్టణంలోని అనేక సంవత్సరాల నుంచి నిరుపేద ప్రజలకు అన్నదాతగా నిలుస్తూ, కష్టాలలో ఉన్నవారికి ఆదుకునేందుకు సూర్య యూత్‌స్టైల్ యజమాని వల్లంకొండు సూర్యనారాయణ కృషి చేస్తున్నారు. బుధవారం వల్లంకొండు సూర్య జన్మదినం సందర్భంగా పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలను వారి చేతులమీదుగా నిర్వహించారు. ఆర్టీసీబస్టాండు, మసీదు, తెలుగుగంగ కాలనీలలోని అనాథవృద్ధులకు అన్నదానం, పండ్లు, తినుబండారాలను అందించారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ వల్లకొండు సూర్యనారాయణ కరోనా సమయంలోను బద్వేలు, అట్లూరు మండలాలలో అనేక మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందజేస్తూ ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన ఇలాంటి పుట్టి నరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# సేవారంగంలో ముందడుగు

కడప వైద్యవిభాగం, జులై 3, ప్రభాతవార్త:



వ్యాపార రంగం కంటే సేవా రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని నాగార్జున హోటల్ యజమానులు జి.నాగార్జున, జి.భార్గవ్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు పటేల్ రోడ్డు ఎదురుగా వారు నాగార్జున హోటల్‌ను వారు లాంచనంగా ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కడప నగరం ఆర్టీసీ బస్టాండు రైల్వే స్టేషన్ రోడ్డు సౌత్ ఇండియా మా ల్ ఎదురుగా పూర్తి శాఖాహార టిఫిన్, భోజనం ఉంటుందని చెప్పారు. కడప నగరంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజానీకానికి శుచి, శుభ్రత నాణ్యమైన శాఖాహార అల్పాహార వంటకాలతో పాటు మంచి భోజనం అందించడానికి బస్టాండు దగ్గరలో నాగార్జున హోటల్‌ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట సుబ్బయ్య, నగర ప్రముఖులు, మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం



చిట్వేలి, జులై 3, ప్రభాతవార్త:
వాణిజ్య పంట ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులు అధిక ఆదాయాలు పొందవచ్చని ఉద్యానశాఖాధికారిని ఆసియా పేర్కొన్నారు. బుధవారం సంబంధిత పంటలపై ఎంపీఓ సందీప్‌తో కలిసి మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సంచాలకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారిని ఆసియా మాట్లాడుతూ సాగునీరు ఆధారంగా ఉన్న రైతులను ఈ సంట సాగుకు ఉద్యానశాఖ ప్రోత్సహిస్తోందన్నారు. 30 ఏళ్ల వరకు దీర్ఘకాల పాటు దిగుబడి వస్తుందన్నారు. మొదట మూడు సంవత్సరాలు ఈ పంటలో అంతర పంటలను వేసుకొని లాభం పొందవచ్చన్నారు. సువెన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుకు ఉద్యానశాఖ శ్రీకారం చుట్టిందని తెలిపారు. వంద శాతం సబ్సిడీతో ఎకరాకు 125 మొక్కలు అందిస్తామని తెలిపారు. ఎరువులకు, సాగుకు సంవత్సరానికి హెక్టారుకు 4589 రూపాయలు, అంతర పంటలు సాగు చేస్తే అదనంగా మరో రూ.4589 ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఇప్పటికే 45 ఎకరాలలో ఈ పంట సాగు ఉందని వంద ఎకరాలలో ఈ పంట సాగు లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆసక్తి గల రైతులు తమ సచివాలయ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అన్ని గ్రామాలలో ఈ ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించమని సదరు వ్యవసాయ సహాయకులకు సూచించామని అధికారిని తెలిపారు.

# హాస్టల్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



మైదుకూరు జులై 3, ప్రభాతవార్త :
మైదుకూరు పురపాలక పరిధిలోని పలు హాస్టళ్లను మునిసిపల్ కమీషనర్ జబ్బార్‌మీయా బుధవారం తనీఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనీఖీ నిర్వహిస్తున్నామన్నారు. పురపాలక సంఘం పరిదిలోని బీసీ సంక్షేమ హాస్టల్, ఎస్సీ సంక్షేమ హాస్టల్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల హాస్టల్ మరియు వంట ఏజన్సీలను తనీఖీ చేసి అక్కడ సదుపాయాలను గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో ఫీడ్‌బ్యాక్ తీసుకుని వసతీ గృహంలోని నీరు కలుసితమైనదా లేదా అని పరిశీలించారు. ప్రతిచోటా వంట చేసే వాళ్ళతో మాట్లాడి అలాగే స్కూల్ హెడ్ మ్యాస్టర్లతో మాట్లాడి అక్కడ వాటర్‌ను మరియు ఫుడ్ చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ తనీఖీలల్లో కమీషనర్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


